59. శాస్త్రసాంకేతిక రంగంలో స్త్రీ సాధికారత - **Y. BUJJI** 232

60. ధర్మాద్వైత మూర్తి ద్రౌపది - **డా॥ నెల్లూరు విజయకుమార్** 234

61. ప్రగతి రథానికి మహిళే చోదకశక్తి - **డా.ఎం. షామిద బేగం** 237

62. తొలి చరిత్రకారిణి 'బండారు అచ్చమాంబ' - **జి. యమున రాణి** 241

63. గురజాడ ఆలోచనల్లో ఆధునిక మహిళ - **శ్రీమతి బాపన శివమ్మ** 245

64. మహిళా చైతన్యమూర్తి - కనుపర్తి వరలక్ష్మమ్మ - **శ్రీకాంత్ నామా** 249

65. సమత నవల - అరుంధతి పాత్ర చిత్రణ - **డాక్టర్ వై. శ్రీలత** 252

66. వర విక్రయం - స్త్రీ వ్యక్తిత్వ చిత్రణ - **చిలుక మట్టి శారద** 254

67. పునరావాసం నవల-గిరిజన స్త్రీ జీవితం - **డా.పి. భగ్గు నాయక్** 258

68. తెలుగు చలనచిత్ర రంగంలో స్త్రీమూర్తుల పాత్ర - **శ్రీమతి సుభాషిణి ప్రత్తిపాటి** 265

69. భారతదేశంలో మహిళలు - **జి.గిరిజారాణి, శ్రీమతి పి.సంగీత** 268

70. పెద్దన తీర్చిన వరూధిని - **డాక్టర్ కానుకొల్లు బాలకృష్ణ** 274

71. కుటుంబ సామాజిక జీవితంలో స్త్రీ - **పరుచూరి విజయలక్ష్మి** 278

72. పురాణాలలో స్త్రీ మూర్తులు - **డాక్టర్ వి.సునీత** 281

73. పశ్చిమగోదావరి జిల్లాలోని పంచాయితీ రాజ్ శాఖలో మహిళా సాధికారత - **ఎమ్.ఎన్.వి. సూర్యకుమారి** 285

74. విశ్వనాథ సత్యనారాయణ ప్రముఖ సాంఘిక నవలల్లో స్త్రీ పాత్రలు - **అవధానం సుజాత** 288

75. వనితల విజయప్రస్థానం - **డాక్టర్ బాశెట్టి లత** 292

76. ప్రబంధసాహిత్యం - స్త్రీ పాత్రల చిత్రీకరణ - **డా॥ యం.వెంకటలక్ష్మమ్మ** 295

77. కొలకలూరి సౌభాగ్యవతి నవలా - పాత్రల చిత్రీకరణ - **డా॥ యం.వెంకటలక్ష్మమ్మ** 298

78. దుష్యంత చరిత్ర - **రాచపూడి జయసుశీల** 303

79. నిగమశర్మ అక్క - పాత్ర చిత్రీకరణ - **పి.సి.హెచ్. పాలయ్య** 305

80. రామాయణంలో - సీత - **ఎ. వినీల కె. విష్ణువందన** 308

81. కన్యాశుల్కం నాటకం - స్త్రీ పాత్రలు - గురజాడ దృక్పథం - **డా॥ కె॥ సురేష్ కుమాం** 311

82. *Historical Role of women in Telugu literature* - ***Fathima Haseenabi*** *316*

83. 'రంధి' నవలలో దళిత స్త్రీ - చైతన్యం - **డా॥ మల్లెపొగు నాగమ్మ** 323

84. ఆధునిక వచన కవిత్వంలో స్త్రీ - **కె. పద్మారాణి** 327

85. తెలుగు చలనచిత్ర పరిశ్రమలో స్త్రీపాత్ర - **శ్రీమతి.యల్.వి.శోభారాణి, డాక్టర్. రజని దేవి** 336

**Volume 11, Issue 4(4), April 2022**

# INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH

Editor in Chief
**Dr.K.Victor Babu**

Executive Editor
**Dr.Bashetty Latha**
(Special Issue of Conference **Volume 11, Issue 4(4), April 2022**

**Published by**
Sucharitha Publications
48-12-3/7, Flat No: 302, Alekya Residency
Srinagar, Visakhapatnam – 530 016
Andhra Pradesh – India
Email: victorphilosophy@gmail.com
Website: www.ijmer.in

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :7.816(2022); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:11, ISSUE:4(4), April: 2022
Online Copy of Article Publication Available (2022 Issues): www.ijmer.in
Digital Certificate of Publication: http://ijmer.in/pdf/e-Certificate%20of%20Publication-IJMER.pdf
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd April 2022
Publication Date:10th May 2022
Publisher: Sucharitha Publication, India
Cover Page
DOI: http://ijmer.in.doi./2022/11.04.61-148

స్త్రీలు విద్యావంతులై బయట సమాజంలో అడుగు పెడుతున్న క్రమంలో కొత్త ప్రమాదాలను ఎదుర్కోవలసి వస్తుందని ముందే గ్రహించిన గురజాడ "పురుషుడికి బుద్ధిమాంద్యం,క్రూరత్వం" పెరుగుతున్నాయి కాబట్టి స్త్రీలు తమ రక్షణకోసం యుద్ధవిద్యలు సైతం నేర్చుకోవాలని సూచించారు. బయటకు వెళ్ళే సమయంలో ప్రతి స్త్రీకి ఆయుధం ఉండాలి అంటూ స్త్రీల భద్రతను గురించి తపించిన మహామనిషి గురజాడ అప్పరావు. ఈయన రచనలో నేటికి సజీవ పాత్రలుగా వెలుగొందుతున్న కమలిని , కన్యక, పూర్ణమ్మ, సరళ, మెటిల్డా పాత్రలను పరిశీలిద్దాం.

20వ శతాబ్ది మొదటి భాగంలో తెలుగుదేశంలో వేశ్యవ్యవస్థ పటిష్టంగా ఉండేది. వేశ్యల్ని ఉంచుకోవడం సామాజిక గౌరవంగా భావించిన కాలం అది. అయినా ఆధునిక స్త్రీలు మానవ చరిత్రను తిరిగి రాయగలరని గురజాడ వ్యక్తపరచిన ఆశాభావానికి వ్యాఖ్యానరూపమే "దిద్దుబాటు" కథానిక. ఈ కథ లో కమలిని గోపాలరావు భార్యభర్తలు. ఇద్దరు చదువుకున్నవారే, కానీ గోపాలరావు వేశ్యా వ్యామోహంలో పడి భార్యను నిరాదరిస్తాడు. సంస్కరణ సభలకు వెలుతున్నానని అబద్ధం చెప్పి ఒక వేశ్య ఇంట్లో ఆటపాటలతో కాలం గడిపి రోజూ ఇంటికి ఆలస్యంగా వస్తూంటాడు నిజాన్ని తెలుసుకున్న కమలిని భర్తను మార్చుకోవలని నిర్ణయించుకుంది.

స్త్రీ అంతగా ఎదగని ఆ కాలంలో గొడవ చెయ్యడానికి, ఎదురు తిరాదానికి, విడాకులివ్వడానికి వీలుకాదు కాబట్టి భర్త మనోభావాలు దెబ్బతినకుండా సున్నితంగా తిరుగుబాటు చేయాలనుకుంది. అందుకే ఉత్తరంలో తాను పుట్టింట్టికి వెళ్ళిపోతున్నట్లు రాసిపెట్టి మంచం క్రింద దాచ్చుంది. గోపాలరావు ఆ ఉత్తరం చదివి తన తప్పేంటో తెలుసుకున్నాడు. భార్య విలువను గ్రహించాడు తనని తాను మార్చుకున్నాడు.

అదర్శ దాంపత్యం ఇతి వృతంగా సాగిన ఈ కథలో వ్యేశ్యాలోలుడు అయిన భర్తను ఆదారి నుండి మరలించి సంసార జీవితాన్ని సరిదిద్దుకుంది కమలిని. వైవాహిక వ్యవస్థలోని నైతికతను దర్పణం వంటిది కమలిని పాత్ర. భర్తమార్గం తప్పినప్పుడు చదువుకున్న భార్య యొక్క కర్తవ్యమేమిటో గురజాడ ఈ కథలో చక్కగా వివరించారు. ఈ కథలో కమలిని విద్యవంతురాలైన స్త్రీగా, ఉన్నతమైన వ్యక్తిగా, స్త్రీ చైతన్యానికి ప్రతీకగా కనిపిస్తుంది.

**కన్యక:**– ఒక శెట్టి కూతురు ఒక రోజు కన్యక అందంగా అలంకరించుకొని, హంసలా నడుస్తూ తన చెలికత్తెలతో కలిసి నవ్వులు చిందిస్తూ రాజ వీధికి వచ్చింది. ఇంతలో ఆ దేశాన్ని పరిపాలించే రాజు వారికి ఎదురుగా వచ్చాడు. కన్యక అందాన్ని చూసి రాజు కన్ను చెదిరింది. రాజు నన్ను అహంకారంతో ఆమెను బలవంతంగా చెరపట్టి మన్మథ రాజ్యం ఏలాలని, రసికులలో గొప్పవాడనిపించుకోవలని తన దుష్ట మంత్రుల సాయంతో కన్యకను చుట్టుముట్టారు.

కన్యక బెదరక ధైర్యం తెచ్చుకొని తనను తాకవద్దని, మొదట దైవకార్యన్ని నెరవేర్చి వస్తానని చెప్పింది. కన్యక తండ్రి కూడా తన జాతి వన్నె పెరుగుతుందని ఆశపడి తన కుమార్తెను అగ్ని సాక్షిగా వివాహం చెసుకోమని విన్నవించాడు. అందరూ వీరభద్రుడి గుడికి వెళ్ళారు.కన్యక దుర్గ కొలనులో స్నానం చేసి ఎర్రని పూలమలను ధరించి వచ్చింది. గుడిలో అగ్నిగుండం మండుతోంది. తన జాతి వారిని ఉద్దేశించి "అన్నలార! తండ్రులార! నా విన్నపం వినండి. వైశ్య కులంలో భార్యా బిడ్డలను రక్షించుకోవడానికి మీకు పౌరుషం లేదా? పదవుల కోసం ఆశపడక కాసు, వీసం దాలు అనుకోకుండ బుద్ధిబలం, బాహుబలం పెంచుకోని దేవుడిపై భారంవేసి రాజుల్లో రాజుల్లా జీవిచండి. రాజును పాలించే దేవుడు కూడ ఉంటాడని" సందేశం ఇచ్చింది. రాజు వైపు చూస్తూ నీవు నిజంగా పట్టమేలే రాజువైతే నన్ను పట్టుకో అంటూ కన్యక అగ్ని ప్రవేశం చేసింది.

సమాజంలో కనిపించే తప్పు ఒప్పులను ఎత్తి చూపడమే కాక స్త్రీ ఆత్మాభిమానంతో బ్రతకాలని, తన అభిమతాన్ని వ్యతిరేకంగా లొంగిపోకూడదని, అవసరమైతే ఆత్మ త్యాగం చేసుకునైనా కనువిప్పు కలిగించాలనే సామజిక అంశాన్ని తన రచనా వస్తువుగా స్వీకరించి గురజాడ కన్యక రచించాడు. కన్యక ఒక శక్తిగా, స్వతంత్రమైన భావలు కలిగిన స్త్రీగా మనస్సున్న మనిషిగా, చైతన్యానికి స్ఫూర్తిగా, ఆధునిక దృక్పధానికి నిదర్శనంగా కన్యక పాత్ర సృష్టించబడింది.


Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :7.816(2022); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:11, ISSUE:4(4), April: 2022
Online Copy of Article Publication Available (2022 Issues): www.ijmer.in
Digital Certificate of Publication: http://ijmer.in/pdf/e-Certificate%20of%20Publication-IJMER.pdf
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd April 2022
Publication Date:10th May 2022
Publisher: Sucharitha Publication, India

DOI: http://ijmer.in.doi./2022/11.04.61-148

**పూర్ణమ్మ :-** ఆనాటి సమాజంలో కాన్యాశుల్కం అనే దురాచారన్ని వ్యతిరేకిస్తూ గురుజాడ రాసిన గేయకవిత "పూర్ణమ్మ". ఒక పూజారింట పుట్టిన పుత్తడి బొమ్మ "పూర్ణమ్మ". పెళ్లి అనే అచారం సంఘములో కుటుంబ వ్యవస్థను పెంచి పోషించే చక్కని సాధనంగా కాక రక్త మాంసములను విక్రయించే వ్యాపార వ్యవస్థగా మారింది. ఆడపిల్లని పెళ్ళి పేరుతో జరిగే క్రయవిక్రయాలలో ఒక వస్తువుగా భావించేవారు ఈ దురాచారానికి బలి అవుతున్న బాలికలపట్ల అత్యంత కరుణతో వారికి సమాజం చేస్తున్న అన్యాయాన్ని కళ్ళకు కట్టినట్టు చేయడానికి, చిన్నారి బాలికలకు ప్రతినిధిగా " పూర్ణమ్మ " అనే పాత్రను సృష్టించి కరుణ రసాత్మకమైన గేయ కావ్యంగా గురజాడ రచన సాగింది.

ఈ గేయంలో గురజాడ విరిసీవిరియని పూలతో చిన్నారి బాలికలను పోల్చారు. కమ్మగా మాటలు చెప్పే అమ్మాయిలను కొమ్మల్లారా అని సంబోధించాడు. ఈ గేయంలోని పూర్ణమ్మ బంగారు బొమ్మలా ఎంతో అందంగా ఉంటుంది. అన్నదమ్ముల మధ్య అపురూపంగా పెరిగింది. ఆయా కాలాలలో , సమయాలలో వికసించే పూలను, పండే పండ్లను సేకరించి భక్తి శ్రద్ధలతో దుర్గమ్మను పూజించేది. పెళ్ళీడుకు రాగానే తల్లిదండ్రులు మానవత్వం అనే కనీస ధర్మాన్ని వదిలేసి, డబ్బుకు లొంగిపోయి ఒక ముసలివానికి ఇచ్చి వివాహం చేసారు.ముసలివాడైన భర్తను చూసి పూర్ణమ్మ ఎంతో బాధపడింది. స్నేహితులు సైతం నీ మొగుడు తాత అంటూ వేళాకోళం చేసారు. తన నవ్వుల మాటున దుఃఖాన్ని దాచేసింది. కాపురానికి వెళ్లాల్సిన రోజు రానే వచ్చింది. పూర్ణమ్మ తల్లిదండ్రుల దీవెనలందుకుంది. "కలకాలం సుమంగళిగా ఉండమ్మా " అంటూ తల్లిదండ్రులు తనని దీవించడం చూసి పక్కున నవ్వింది పూర్ణమ్మ.

ప్రతిరోజూ సాయంత్రంలాగే దుర్గను ప్రార్థించివస్తానని చెప్పి ఇంటి నుంచి బయలుదేరింది, సాయంకాలమైంది, చీకటి పడింది. అర్ధరాత్రి వేటకు వెళ్లే క్రూర జంతువులు తిరిగే సమయం కూడా సమీపించింది అయినా పూర్ణమ్మ ఇంకా ఇంటికి తిరిగి రాలేదు .

కన్నుల కాంతులు కలువల చేరెను
మేలిమిజేరెను మేనిపసత!
హంసల జేరెను నడకల బెడగులు
దుర్గను జేరను పూర్ణమ్మ .... అంటూ

గురజాడ ఈ గేయకథానికను ముగించారు. ఈ వాక్యాల ద్వారా పూర్ణమ్మ ఆత్మహత్య చేసుకుందన్న విషయం అర్థమవుతుంది. తనలాంటి దుస్థితి ఇతర ఏ ఆడపిల్లకు రాకూడదనే బలమైన కోరికను, నిరసనను ప్రాణత్యాగం చేసి తెలియజేసింది పూర్ణమ్మ.

ఈ గేయ కథానికను లోతుగా పరిశీలిస్తే పూర్ణమ్మ పుత్తడిబొమ్మ కాదు, రక్తమాంసాలున్న మనసున్న మామూలు మనిషి. రెండు హృదయాలను జతజేసే వివాహానికి అందమైన కలలు కనే కళ్ళకీ , డబ్బు సంకెళ్ళేసే కాలంలో పూర్ణమ్మ కొలనులో కల్సింది. మనుషులు బంగారు ఆభరణాలు దిగేసి కృత్రిమంగా జీవం కల్పించిన నిర్జీవ ప్రతిమ దుర్గమ్మైతే, ఆ మనుషులే దారుణంగా జీవశక్తిని హరించివేసిన సజీవ ప్రతిమగా పూర్ణమ్మ కనిపిస్తుంది.

**సరళ :** సైన్స్ పాఠాలు చెబుతూ సమయం దొరికినప్పుడల్లా వేశ్య వృత్తిని నిర్మూలించాలనే ఆశయంతో ఉపన్యాసాలు ఇచ్చే వ్యక్తిగా " సంస్కర్తహృదయం "కథలో ప్రొఫెసర్ రంగనాథ అయ్యర్ పాత్ర మొదట కనిపిస్తుంది. ఒక రోజు ప్రొఫెసర్ సరళను చూసి "ఓహో ! ఏమా సౌందర్య రాశి" అని ఆశర్యపోతాడు. ఆమె ఒక వేశ్య. పేరు సరళ అని తన మిత్రుడు చెప్పగా అతని హృదయం నీరసిస్తుంది. సరళ వేశ్య కాబట్టి తనకు సులభంగా లభిస్తే బాగుంటుందని అయ్యర్ భావించాడు. ఆ క్షణం నుండి వేశ్య వృత్తిని నిర్మూలించాలనే తన ఆశయం పతనమవడం మొదలవుతుంది.

సరళను సంస్కరించాలనే కారణాన్ని అడ్డం పెట్టుకొని ఆమెను కలుస్తాడు. ఒక వైపు సరళను కోరుకుంటూనే, మరోవైపు తనకు తాను నీతి నియమాలు, విలువలు కలవాడిగా నిరూపించుకునే ప్రయత్నాలు చేస్తుంటాడు. సరళ శ్రేయస్సు కోరుకునే

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :7.816(2022); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:11, ISSUE:4(4), April: 2022
Online Copy of Article Publication Available (2022 Issues): www.ijmer.in
Digital Certificate of Publication: http://ijmer.in/pdf/e-Certificate%20of%20Publication-IJMER.pdf
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd April 2022
Publication Date:10th May 2022
Publisher: Sucharitha Publication, India
Cover Page
DOI: http://ijmer.in.doi./2022/11.04.61-148

# 63. గురజాడ ఆలోచనల్లో ఆధునిక మహిళ

శ్రీమతి బాపన శివమ్మ,
తెలుగు అధ్యాపకురాలు,
ప్రభుత్వ డిగ్రీ కాలేజి,
రాయచోటి.

ఆధునిక కవులలో గురజాడ అప్పారావు గారు బహు ప్రముఖులు, గొప్ప సంఘసంస్కర్త. కందుకూరి వీరేశలింగం సాంఘిక విప్లవాన్ని , గిడుగు వెంకటరామ్మూర్తి భాషా విప్లవాన్ని కలగలిపి సరికొత్త సాహిత్య విప్లవాన్ని సృష్టించిన నవయుగ వైతాళికుడు. కవిశేఖర , మహాకవి , అభ్యుదయ కవితాపితామహుడుగ ప్రసిద్ధి చెందాడు. తెలుగు సాహిత్యాన్ని కొత్త మలుపు తిప్పి , కొత్త పలుకుబడికి కొత్త ఊపిరి పోసిన యుగకర్త. కన్యా శుల్కం , దిద్దుబాటు , నీలగిరి పాటలు, సుభద్ర, ముత్యాలసరాలు, రుతు శతకం, మెరుపులు, పూర్ణమ్మ, కన్యక , లవణ రాజుకల, దిల్లాణీయం, కొండు భట్టీయం మొదలైనవీయన రచనలు. మానవతావాదం, స్త్రీజనోద్ధరణ, సంఘసంస్కరణ, ప్రేమతత్వం వీరి రచనల్లో ప్రధానంగా కానిపిస్తాయి.

ఆధునిక తెలుగు సాహితీ వినీలాకాశంలో సమాజానికి సంబంధించిన వివిధ సమస్యల్ని మానవతా దృక్పథంతో పరిశీలించిన మొదటి కవి గురుజాడ. ప్రధానంగా ఆంధ్ర దేశంలో చుట్టు ఉన్న ప్రాంతంలో ఎక్కువగా విస్తరించి ఉన్న కన్యాశుల్కం , బాల్య వివాహాలపై తన దృష్టిని కేంద్రీకరించాదు. ఇవి మాత్రమే కాక వేశ్యల దురవస్థలు, వివాహవ్యవస్థలోని లోటు పాట్లు, స్త్రీల పట్ల నిరసన మొదలైన స్త్రీల సమస్యలను కూడా గురజాడ తన రచనల్లో చర్చించాదు. తరతరాల ప్రపంచ చరిత్రను పరిశీలిస్తే భిన్న సమాజల్లో స్త్రీ పరిస్థితి ఇంచుమించు ఒక్కటే అని చెప్పవచ్చు. హింధు సమాజం స్త్రీని ఒకప్పుదు దేవతగా గుర్తించి ఆరాధించింది, తరువాత ఆ సమాజమే స్త్రీని నిర్లక్ష్యం చేసింది. బాల్యం నుండి వృద్ధాప్యం వరకు ఎవరితోదు లేకుండా స్వతంత్రంగా బ్రతకలేని దౌర్భాల్యాన్ని స్త్రీకి అంటగట్టింది.

స్త్రీకి ఆర్థిక స్వాతంత్ర్యం లేదు. చదువు లేదు పెళ్ళిలో ఆమె ఇష్టయిష్టాలతో సంబంధమే లేదు. అంతేకాకుండా బాల్యవివాహాలు, సతీసహగమనం పేరుతో స్త్రీ ప్రాణానికే ముప్పు తెచ్చి పెట్టింది సమాజం. అలాంటి పరిస్థితుల్లో గురజాద అప్పారావు మన సమాజంలొ స్త్రీలకున్న స్థానాన్ని బాగా అవగాహన చేసుకున్నాదు. స్త్రీల కన్నీటి గాథలకు కారణం తెలుసుకున్నాదు. దుస్సాధ్యమైన సామాజిక నీతి సూత్రాలపై స్త్రీ పురుష సంబంధాలు ఆధారపడి ఉన్నాయని గ్రహించాదు. గురజాద రచనలన్నింటిలోను స్త్రీల పట్ల అయనకున్న సంస్కరణ దృష్టి కనబదుతుంది. స్త్రీల కన్నీటి గాథలకు ఆర్థిక స్వాతంత్ర్యం లేక పోవదం కూడా ఒక ప్రధాన కారణమని గ్రహించిన గురజాద ఆర్థిక స్వావలంబనను కలిగించే ఆధునిక విద్యను స్త్రీలందరికీ అందుబాటులోనికి తీసుకురావాలని ఆశించాదు.

గురజాద రచనల్లోని కమలిని, కన్యక, పూర్ణమ్మ, నాంచారమ్మ, వెంకమ్మ, మీనాక్షి, బుచ్చమ్మ లాంటి స్త్రీ పాత్రలన్నీ ప్రత్యక్షంగానో, పరోక్షంగానో పితృస్వామిక ఆదిపత్యాన్ని వ్యతిరేకించినవే. ఇక మధురవాణి, సరళ పాత్రలైతే గురజాద విమర్శాత్మక దృక్పథానికి ప్రతినిధులుగా కనిపిస్తాయి.ఈయన సాహిత్యములో ఎంత వెతికినా ఏ ఒక్క స్త్రీ పాత్ర మీదగాని, పీడిత కులాల పాత్రపై గాని చిన్న చూపు చూసినట్లు కనబదదు. "శ్రమ వంటి వస్తువు లేదు" అంటూ శ్రమ విలువను గౌరవించాదు. వంటిళ్ళలో వృధా అవుతున్న స్త్రీల శ్రమను గూర్చి ప్రశంసిస్తూ " ఆమె అబల అని మీరంటారు. అర్థం లేని మాట. మన దేశంలోని రైతు కుటుంబంలోని స్త్రీ పురుషుడి కంటే బలమైనది, గట్టిది, ఓపికగలదీ అంటూ శ్రామిక వర్గాల స్త్రీలను సమాజానికి ఆదర్శంగా నిలబెట్టాదు.

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :7.816(2022); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:11, ISSUE:4(4), April: 2022
Online Copy of Article Publication Available (2022 Issues): www.ijmer.in
Digital Certificate of Publication: http://ijmer.in/pdf/e-Certificate%20of%20Publication-IJMER.pdf
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd April 2022
Publication Date:10th May 2022
Publisher: Sucharitha Publication, India
Cover Page
DOI: http://ijmer.in.doi./2022/11.04.61-148

వాడిలా "నీవు ఎవరినైనా పెళ్ళి చేసుకుంటే బావుంటుందని" అంటాడు. దానికి సమాధానంగా సరళ "ఎవడో ఒక ఛండాలుడికి నేను కలకాలం పూర్తిగా బానిసనై పడుండాలనేనా మీ తాత్పర్యం" అంటూ నవ్వుతుంది. పురుషుడు ఎలాంటి వాడైనా స్త్రీకి ఇష్టం లేకపోయినా, ఎవరికో ఒకరికి బలవంతంగా కట్ట బెట్టే వివాహ వ్యవస్థను గూర్చి సరళ ఎన్నో ప్రశ్నలు వేస్తుంది. వాటికి ప్రొఫెసర్ దగ్గర ఎలాంటి సమాధానము లేదు. అంతే కాదు తాను చదివిన పుస్తకాలలోని సిద్ధాంతాలనుగాని, భావాలను ఆధారం చేసుకొని సరళ వేసే ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వలేకపోయాడు. ఒక రోజు పాటపడుతున్న సరళను ప్రొఫెసర్ ముద్దు పెట్టుకోవడంతో అతని పతనం తీవ్రరూపం దాల్చినట్లు అర్థమౌతుంది. ఈ కథలోని అయ్యర్ తనకు తాను సంస్కరించుకోలేక పోయాడు. ఇక ఎదుటివారిని ఎలా సంస్కరించగలడు. ఎంతో ఉన్నతమైన లక్షణాలు కలిగినవాడిగా మొదలైన అయ్యర్ పాత్ర ఒక కపట సంఘ సంస్కర్తగా ముగిసింది.

**మెటిల్డా:** యవ్వనంలో ఉన్న ఒక అందమైన యువతి మెటిల్డా. 55 సంవత్సరాలు దాటిన ముసలివానితో వివాహమైంది. వీరింటికి దగ్గరలో ఉండే కాలేజి యువకులతో సమస్య మొదలవుతుంది. ఒక కాలేజి యువకుడు ప్రతి రోజు గుమ్మం ముందుగా వెళ్తూ మెటిల్డాను చూస్తూ ఉంటాడు. ఇది సహించలేని ముసలి భర్త అతన్ని ఆపి " మెటిల్డాను నీ వెంట తీసుకువెళ్ళు పీడ విరగడవుతుందని " గట్టిగా అరుస్తాడు. భర్త అనుమానాన్ని గ్రహించిన మెటిల్డా" మీరు మీ స్నేహితులు నన్ను కాపురం చేసుకోనివ్వరా ! తలవంచుకుని మీ దారిన మీరు పోతే, నా బ్రతుకు నేను బ్రతుకుతాను" అని ఉత్తరం రాసి ఆ యువకునికి పంపిస్తుంది. కొన్ని రోజుల తరువాత ఆమె యోగ్యురాలని,నిజాయితీపరురాలని భర్త తెలుసుకుంటాడు. కాలేజి యువకులను తన ఇంటికే పిలిచి మెటిల్డాతో కాఫీ ఇప్పించి తన భార్యలోని సుగుణాలను మీ వల్లనే తెలుసుకోగలిగానని వారితో చెప్పాడు.

ఈ కథలో గురజాడ సామాజిక జీవనానికి వివాహ వ్యవస్థ యొక్క అవశ్యకతను పరోక్షంగా తెలియజేసాడు . భర్త కొట్టిన,తిట్టినా చివరికి అనుమానించిన భర్తతోనే తన జీవితం అనుకుని జీవనం సాగించే ఎంతో మంది స్త్రీలకు ప్రతినిధిగా "మెటిల్డా" పాత్ర కనిపిస్తుంది. భార్య భర్తలు స్వేచ్ఛగా కుటుంబ జీవనం సాగిస్తూ ఒకరి స్వేచ్ఛను మరొకరు గౌరవించుకోవడం వల్లనే కుటుంబ జీవితం అర్థవంతంగా ఉంటుందని ఈ కథలో గురజాడ చక్కగా తెలియచేసారు.


Cover Page

DOI: http://ijmer.in.doi./2023/12.11.1-78
www.ijmer.in
INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2023); IC VALUE:5.16; I
Peer Reviewed and Refereed Journal: VOLUME:12, ISSUE:11(1), No
Online Copy of Article Publication Availa
Scopus Review ID: A2B96
Article Received: 2nd
Publication Date:15th
Publisher: Sucharitha Pu
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublicat

# విషయసూచిక

1. తెలుగు సాహిత్యం ఎంతో గొప్పది – శ్రీ సి.వి. రాజగోపాల రెడ్డి
2. ప్రాచీన సాహిత్య ప్రక్రియలు – ప్రారంభం – ప్రేరణ – డా. పి.సి. వెంకటేశ్వర్లు
3. సమకాలీన సమాజాన్ని ప్రతిబింబించేదే సాహిత్యం – ఆచార్య ఎన్. ఈశ్వర రెడ్డి
4. సదస్సు సంచాలకునిగా నా మాట – డా. పల్లా కృష్ణ
5. సంచాలకుల మాట – డా. ఎం. లక్ష్మయ్య

1. తెలుగు సాహిత్యంలో విప్లవోద్యమ నవలలు – డా. కె. చెన్నకేశవరెడ్డి
2. 'అణిముత్యాలు' కథా సంపుటిలో వస్తు పరిశీలన – డా. కుమ్మెత లక్ష్మీనారాయణ రెడ్డి
3. వస్తు శిల్పాలు – డా. యస్.సి. సంజీవరెడ్డి
4. పాండురంగ మాహాత్మ్యం – భక్తితత్వం – డా. ఎం. లక్ష్మయ్య, **డా.పల్లా కృష్ణ**
5. "తెలుగు సాహితీ ప్రక్రియలలో కందుకూరి వీరేశలింగం ప్రయోగాలు : ఒక పరిశీలన" – డా. డి. సహదేవుడు
6. ఆశారాజు వచన కవిత్వం – అనుశీలన – డా. వి. పవన్ కుమార్ రెడ్డి
7. భాగవతం పోతన కవితా ప్రక్రియ – ఆరె. రాజు
8. స్వేచ్ఛ – నవల – అరుణ పాత్ర – బి. శివమ్మ
9. పాల్కురికి సోమనాథుడు / శైవభక్తితత్వం – అన్నపూర్ణ బత్తుల
10. తెలుగు సాహిత్యం – స్త్రీవాదం – డా. బి. భవాని
11. భాగవతం – గురు శిష్యుల సంబంధం – బి. ఈర నారప్ప
12. ధిక్కార స్వరం 'దిగంబర కవిత్వం' – డా. భమిడిపాటి గౌరీ శంకర్
13. మంత్రాల రామన్న మొండితనం నవల – విశ్లేషణ – డా. బి. రాజశేఖర్
14. సిరివెన్నెల సీతారామశాస్త్రి – స్ఫూర్తిదాయక గీతాలు – బండారు రవి
15. దిలావర్ కథలు – గిరిజన జీవితం – బానోతు స్వామి
16. విజయనగర పాలకుల కాలంలో సాహిత్యం – పరిశీలన – సి. అయ్యవారప్ప
17. రాయలసీమ వ్యావసాయిక జీవితం – 'ఋతుపవనాలు' నవలాంశం – చిట్టి రవీంద్ర

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEAR
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2023); IC VALUE:5.16; ISI VALUE:2.
Peer Reviewed and Refereed Journal: VOLUME:12, ISSUE:11(1), November: 2
Online Copy of Article Publication Available (2023 Is
Scopus Review ID: A2B96D3ACF3FE
Article Received: 2nd November
Publication Date:15th November
Publisher: Sucharitha Publication, I
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER
DOI: http://ijmer.in.doi./2023/12.11.1-78
www.ijmer.in

# సిఎస్ఎస్ఆర్ & ఎస్ఆర్ఆర్ఎం డిగ్రీ & పిజి కళాశాల

Accredited by NAAC with 'A' Grade

# తెలుగు సాహిత్యం - ప్రక్రియా వైవిధ్యం

## అంతర్జాల జాతీయ సదస్సు

5, 6 జులై, 2023

గౌరవ సంపాదకులు

**శ్రీ సి.వి. రాజగోపాల్ రెడ్డి**, ప్రిన్సిపాల్

సహాయ సంపాదకులు

**డా. పల్లా కృష్ణ**, వైస్-ప్రిన్సిపాల్

**డా. యమ్. లక్ష్మయ్య**, తెలుగు విభాగాధిపతి

**తెలుగు శాఖ**

# సిఎస్ఎస్ఆర్ & ఎస్ఆర్ఆర్ఎం డిగ్రీ & పిజి కళాశాల

**కమలాపురం, వైఎస్ఆర్ కడప జిల్లా**

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2023); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:12, ISSUE:11(1), November: 2023
Online Copy of Article Publication Available (2023 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd November 2023
Publication Date:15th November 2023
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdfe-CertificateofPublication-IJMER.pdf

Cover Page

DOI: http://ijmer.in.doi./2023/12.11.1-78
www.ijmer.in

# స్వేచ్ఛ - నవల - అరుణ పాత్ర

**బి. శివమ్మ**, తెలుగు అధ్యాపకులు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, రాయచోటి,
చరవాణి : 9581471476

**పరిచయం:** స్వేచ్ఛ నవలలో ఇతివృత్తం సామాజికం. ఇందులో కథ విపులమైంది కాదు, విస్తృతమైంది కాదు. ఇదొక పెద్ద కథ. మాలపల్లి, వేయిపడగలు లాగా అన్నాకెరినినా, నేరం శిక్షలాగా, బృహత్తర నవల కాదు. పరిమితమైన పాత్రలతో, పరిమిత కాలంలో ఈ నవలా కథ నడిచిపోతుంది. కథ ముక్కుసూటిగా నడిచిపోతుంది. సందులు గొందులు తిరగదు. ఉపకథలు లేవు. ఒక్క ఉమ కథ తప్ప. నవలల్లో పాత్రలను వివిధ రకాలుగా విభజిస్తారు. స్త్రీ వాద రచనల్లో సహజంగానే పాత్రల్ని స్త్రీ పాత్రలు, పురుష పాత్రలు అని విభజించుకోవాలి. మరో విభజన పనికి రాదు. జానకి రామయ్య, గోపాలరావు, కేశవరావు, క్రిష్ణమూర్తి, ప్రకాశం, సుధీర్ స్వేచ్ఛ నవలలో పురుష పాత్రలు. కనకమ్మ, సీతమ్మ, సుశీల, కమలమ్మ, ఉమ, అరుణ స్త్రీ పాత్రలు పురుషులలో ప్రకాశం, స్త్రీలలో అరుణ ప్రధాన పాత్రలు.

**అరుణ పాత్ర :** తల్లిదండ్రులు, అన్నా వదినలు, మొదటి నుంచి కట్టుబాటుల్లో పెంచడం వల్ల సహజంగానే అరుణ చిన్నప్పటి నుంచి స్వేచ్ఛ కోసం పరితప్పించింది. తనను ప్రేమిస్తున్న ప్రకాశాన్ని ప్రేమ పెళ్లి చేసుకుంటే తనకు స్వేచ్ఛ పెళ్లి ద్వారా ప్రకాశం దగ్గర దొరుకుతుందని ఆశించింది. ఉద్యోగం దొరికితే ఆర్థిక స్వాతంత్ర్యం వచ్చేస్తుందని అనుకుంది. నిజానికి అరుణ ప్రేమించింది ప్రకాశంను కాదు. ప్రకాశం తనను ప్రేమిస్తున్నాడన్న భావనను ప్రేమించింది. ప్రేమించే ముందు ప్రకాశం ఆశయాలను ఆలోచనల్ని తెలుసుకోలేదు. తన ఆలోచనలను, ఆశయాల్ని అతనికి చెప్పలేదు. ప్రకాశం తనలో దేనిని ప్రేమిస్తున్నాడో, తెలుసుకోలేదు. ప్రకాశంను పెళ్లి చేసుకున్నాక తన ఆలోచనలన్నింటినీ ఆచరణలో పెట్టవచ్చును అని అనుకుంది. అందుకే ఆమె చదువు పూర్తి కాగానే తల్లిదండ్రులకు చెప్పకుండా ప్రకాశం దగ్గరికి వెళ్లిపోయింది. పెళ్లి చేసుకుంది. స్వేచ్ఛ కోసం తపించే అరుణకు సహజంగానే పెళ్లి తర్వాత సామాజిక సందర్భాలలో ప్రతి స్పందించింది. ప్రకాశం నుంచి ఎన్‌కౌంటర్లు ఎదుర్కొంది. అప్పుడు గాని పెళ్లి ద్వారా కూడా తనకు స్వేచ్ఛ రాలేదని తెలుసుకున్నది.

**అరుణ ప్రకాశం :**

వచ్చిందనుకున్న స్వేచ్ఛను ప్రదర్శించడానికి చేసిన మొదటి ప్రయత్నాన్ని అబార్షన్ చేయించుకోవడాన్ని ప్రకాశం అణచి వేశాడు. 1857 నాటి ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామాన్ని బ్రిటిష్ వాళ్లు అణచి వేసినట్లుగా, అరుణ అబార్షన్ అనే మాటను మరచిపోయిందని నమ్మకం కలిగే దాకా ప్రకాశం సీరియస్‌గా ఉండడం ద్వారా అతను ఆమె మీద విజయం సాధించాడు. అయితే ఆ వైఫల్యాలే అరుణ పురోగమనానికి పథ నిర్దేశం చేసింది. అరుణ లేనప్పుడు పాపకు ఫిట్స్ వచ్చినపుడు, ఆసుపత్రికి తీసుకుపోవడానికి ఇంట్లో ఉండనందుకు, ప్రకాశం ప్రవర్తించిన తీరు అరుణకు కళ్లు తెరిపించింది. పాప సంరక్షణ బాధ్యత తనదేనా ప్రకాశం బాధ్యత లేదా! అని ప్రశ్నించుకున్నది. కాలేజీలో లెక్చరర్ల అసోసియేషన్‌లో చేరినప్పుడు, ఆమె ఫోటో పేపర్లో వచ్చినప్పుడు అసోసియేషన్‌లో చేరినప్పుడు, ఆమె ఫోటో పేపర్లో వచ్చినప్పుడు అసోసియేషన్‌కు నెలనెలా వందరూపాయలు చందా కట్టినప్పుడు ప్రకాశం మాట్లాడిన మాటలు అతనంటే ఏమిటో బాగా అర్థం చేసుకుంది. అరుణ. అప్పుడే "ప్రకాశానికి ఇష్టం లేదని తాను తనకిష్టమైన పనులు

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2023); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:12, ISSUE:11(1), November: 2023
Online Copy of Article Publication Available (2023 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd November 2023
Publication Date:15th November 2023
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf
DOI: http://ijmer.in.doi./2023/12.11.1-78
www.ijmer.in

మానెయ్యాలా!" అని ప్రశ్నించుకుంది. ఆ తర్వాత పత్రికలో వ్యాసం (వచ్చినప్పుడు) రాసినప్పుడు, సంగమ్మను విచారించడానికి పెళ్లినప్పుడు, ఎలక్ట్రానిక్ ఫ్యాక్టరీకి వెళ్లి సర్వే చేసినపుడు ప్రకాశం ప్రశ్నలను అరుణ తిరిగి ప్రశ్నించింది. అతని బెదిరింపులను తిరస్కరించింది. చివరగా మెహంధీకి వెళ్ళేప్పుడే తిరిగి వచ్చి ప్రకాశాన్ని వదలి బయటకి వెళ్లి పోవాలని నిశ్చయించుకుంది. అలాగే మెహందీ నుంచి తిరిగి వచ్చి ఢిల్లీకి తమ దగ్గరికి ప్రమాణమై పోయింది.

ఇంట్లో భర్త రూపంలో ప్రకాశమే కాక, ఉద్యమకారులుగా, కేశవరావు, క్రిష్ణమూర్తి లాంటి వాళ్లు కూడా తనను కుటుంబ పరిధిలోనే ఉంచాలని చూస్తున్నారని, తెలుసుకొని వాళ్ళకు బుద్ధి చెప్పి వచ్చేస్తుంది. తనతోటి మహిళలు ఏమాత్రం ఎదుగూ బాదుగూ లేకుండా తన ప్రవర్తన పట్ల గుస, గుసలు పోవడం, వ్యంగ్యంగా మాట్లాడడం చూసి ఆమె మధన పడుతుంది. చివరికి మనలాంటి వాళ్ళ స్వేచ్ఛ కోసం ఏమీ చేయకపోతే మన స్వేచ్ఛకు అర్థమేముంది! నాకు ప్రపంచంలో సజీవ సంబంధం కావాలి. నా ఉనికి వల్ల సమాజానికి చలనం ఉండాలి.

మొత్తం సమాజాన్ని మార్చడం నాకు చేతకాదని నాకు చేతనైంది కూడా నేను చెయ్యవద్దా? అలా చేయకుండా నేను బ్రతకలేనని తెలిసిపోయింది. ఆ పనిలో నన్ను నేను నిరూపించుకుంటున్నాను. నా బ్రతుకులో మాత్రమే నేను బ్రతకడానికి ఐతే స్వేచ్ఛ అక్కర్లేదు. నా స్వేచ్ఛకు ఒక అర్థం ఉండాలి. ఆ అర్థం కోసం అన్వేషించడమే ఇప్పుడు నా పని, అని ఉమతో తన నిర్ణయాన్ని ప్రకటిస్తుంది అరుణ. అరుణ పాత్ర పరిణామ శీలమైంది. సజీవ పాత్ర ప్రారంభంలో స్వేచ్ఛ కోసం తపించి స్వేచ్ఛ అంటే ఏమిటో తెలుసుకొనే దశకు ఎదిగింది.

**ముగింపు :** కన్యాశుల్కం నాటకంలో ప్రారంభంలో అమాయకంగా ఉండే మధురవాణి చివరికి తిరుగుబాటు పాత్రగా మారినట్లు అరుణ కూడా తిరుగుబాటు పాత్రగా పరిణమిస్తుంది. మధుర వాణి తనను మోసం చేసిన గిరీశాన్ని చివరికి మానవతా దృక్పథంతో మన్నించేస్తుంది. అరుణ తన పీడకుల పట్ల జాలి చూపదు. తన లాంటి పీడితుల పట్ల భాధ్యతలు నిర్వహించేందుకు పూనుకుంది. అరుణ అంటే ఎరుపు రంగు గలది. ఎరుపురంగు తిరుగు బాటుకు సంకేతం. అరుణ అంటే తిరుగు బాటు, విప్లవం.

**ఆధార గ్రంథాలు :**


**1.** స్వేచ్ఛ నవల - ఓల్గా

**2.** నవలాశిల్పం - వల్లంపాటి వెంకటసుబ్బయ్య

**3.** కన్యాశుల్క నాటక కళ - సర్దేశాయ్ తిరుమలరావు

**Dr. K. VICTOR BABU**
M.A.,M.A.,M.Phil.,Ph.D.,PDF, (D.Lit)
Professor
& Editor-in-Chief
International Journal of Multidisciplinary
Educational Research (IJMER) & Sucharitha: A
Journal of Philosophy and Religion
Mettu University, Metu, Ethiopia.

IJMER

ISSN : 2277 – 7881
Impact Factor :8.017 (2023)
Index Copernicus Value: 5.16

2277 - 7881

## Editorial……

It is heartening to note that our journal is able to sustain the enthusiasm and covering various facets of knowledge. It is our hope that IJMER would continue to live up to its fullest expectations savoring the thoughts of the intellectuals associated with its functioning .Our progress is steady and we are in a position now to receive evaluate and publish as many articles as we can. The response from the academicians and scholars is excellent and we are proud to acknowledge this stimulating aspect.

The writers with their rich research experience in the academic fields are contributing excellently and making IJMER march to progress as envisaged. The interdisciplinary topics bring in a spirit of immense participation enabling us to understand the relations in the growing competitive world. Our endeavour will be to keep IJMER as a perfect tool in making all its participants to work to unity with their thoughts and action.

The Editor thanks one and all for their input towards the growth of the **Knowledge Based Society**. All of us together are making continues efforts to make our predictions true in making IJMER, a Journal of Repute

**Dr.K.Victor Babu**
**Editor-in-Chief**

# డేగల అనితా సూరి కథలు - కుటుంబ నేపథ్యం

*శివమ్మ బాపన,*

*తెలుగు అధ్యాపకురాలు,*

*ప్రభుత్వ డిగ్రీ కళాశాల,*

*రాయచోటి, అన్నమయ్య జిల్లా.*

**1.పరిచయం :-** కథా ప్రారంభం "అనగనగా" అనే స్థాయి నుండి నేడు "ప్రస్తుతమేంటి" అనే స్థాయికి చేరుకుంది. ఎందుకంటే ఆధునిక సాహిత్యం మొదలయ్యే దాకా వచ్చిన కథలన్నీ ఒక ఎత్తైతే, అనంతరం వచ్చిన కథలు మరొక ఎత్తు. నేటి కథల్లో మనిషి కథా వస్తువుగా, కుటుంబ విషయాలు కథాంశాలుగా మారిపోయాయి. నేడు మానవ జీవితంలో ఎదురయ్యే పరిస్థితులు, వాటికి అనుగుణంగా మారిపోతున్న మనస్తత్వాల గురించి కథలు రాయడం ఎక్కువగా కనిపిస్తుంది. ఆధునిక సాహిత్యంలో కథ అనేది ఒక బలమైన సాహిత్య ప్రక్రియగా పరిణామం చెందింది.

ఆంగ్లభాషా ప్రభావంతో తెలుగులోకి వచ్చిన వివిధ సాహిత్య ప్రక్రియల్లో కథ లేదా కథానిక ఒకటి. ఆంగ్లంలోని " Short story " అనే పదానికి కథ లేదా కథానిక అనే పదాలను సమానార్ధంగా అందరూ అంగీకరించి వినియోగిస్తున్నారు. " కథంటే కథన రూపంలో చెప్పబడే చిన్న నాటకం" అని హెన్రీ థామస్ నిర్వచించారు. " కథ అనేది మొదట్లో కుతూహలాన్ని, చివర్లో ఆలోచనల్ని కలిగించాలి. మధ్యలో చెప్పేది రక్తి కట్టిస్తూ పోవాలి " అని ఆరుద్ర గారు నిర్వచించారు. "పారిశ్రామిక నాగరికత ప్రపంచానికిచ్చిన మహత్తర కానుక కథానిక" అని వల్లంపాటి వెంకటసుబ్బయ్య గారు నిర్వచించారు[1]. "ఏకాంశ వ్యగ్రమై, స్వయం సమగ్రమైన ఖతాత్మక వచన ప్రక్రియ కథానిక" పోరంకి దక్షిణామూర్తి గారు నిర్వచించారు. ఇంకా ఎందరో సాహితీవేత్తలు కథానికను గూర్చి పలు రకాల అభిప్రాయాలను వ్యక్తపరిచారు. వారందరి అభిప్రాయాలను, వచనాలను నిశితంగా పరిశీలించి చూస్తే ఒక ఆసక్తికరమైన సంఘటనను, ఒక విచిత్రమైన మనస్తత్వాన్ని, ఒక అపురూపమైన పరిస్థితినో, ఒక అందమైన ఆలోచనను, ఒక మరచిపోలేని అనుభవాన్ని పాటకుని మనసులో నిలిచిపోయేలా అనువైన భాషలో సులభ శైలిలో మొదటినుండి చివరిదాకా ఆసక్తికరంగా సాగే వచన రచనను కథ అని చెప్పవచ్చు.

**2.కుటుంబ నేపథ్యం :-** కుటుంబం ఒక విశిష్ఠ సంస్థ. కాలంతో పాటు వివిధ పరిస్థితులు, సందర్భాలకు అనుగుణంగా మారుతూ వస్తోంది. ఒక ఇంట్లో నివసించే కొందరి వ్యక్తుల సమూహమే కుటుంబం. వీరి మధ్య వైవాహిక, రక్త సంబంధాలు ఉంటాయి. సమాజ నిర్మాణానికి మూలమైన కుటుంబం మానవజాతి పరిణామ క్రమంలో శాశ్వతమైనదిగా మారింది[2]. అన్ని రకాల మానవ సమాజంలో అతి ప్రధానమైన ప్రాథమిక సమూహమే కుటుంబం.మానవ సామాజిక పునాది కుటుంబ వ్యవస్థ. కుటుంబం కూడా విశ్వజనీనమైనది. ప్రపంచంలో ఎక్కడా కుటుంబ వ్యవస్థ లేని సమాజం లేదు. అందుకే ఎడ్వర్డ్ వెస్టర్ మార్క్ తన" హిస్టరీ ఆఫ్ హ్యూమన్ మ్యారేజ్"అనే గ్రంథంలో మొదటి నుంచే కుటుంబం ఉండేది అని తెలియజేశారు. మనిషి తన దినచర్యను కుటుంబ సభ్యులతో ప్రారంభిస్తాడు. ప్రపంచంలోని ప్రతి వ్యక్తి ఏదో ఒక కుటుంబంలో భాగంగా

---

[1] వల్లంపాటి వెంకటసుబ్బయ్య, కథా శిల్పం (1996), p. 4

[2] వట్టిపల్లి శంకర్ రెడ్డి, కుటుంబ వ్యవస్థ, ఈనాడు ప్రతిభ వ్యాసం (15 ఏప్రిల్ 2024),

ఉంటాడు. అన్ని రకాల నాగరికతల్లో  కుటుంబ వ్యవస్థ ఉందని మాలినోవ్ స్కీ పేర్కొన్నారు. కుటుంబం అనేది కేంద్ర బిందువు అయితే మనిషి జీవితం  అర్థం దాని చుట్టూనే తిరుగుతూ ఉంటుంది. ప్రాచీన భారతీయ సమాజంలో ఉమ్మడి కుటుంబ వ్యవస్థ ఉండేది. నేడు ఆధునికత పెరగడం, నాగరికత పురోభివృద్ధి, శాస్త్ర సాంకేతిక పరిజ్ఞాన వికాసం తీవ్ర ప్రభావాన్ని చూపాయి.దాంతో ఉమ్మడి కుటుంబ వ్యవస్థలో మార్పులు సంభవించి వ్యష్టి కుటుంబాలు ఏర్పడడం మొదలైంది. నేడు సమాజంలో రెండు కుటుంబాలు కలిసి ఉండడం కాదుగదా, రెండు మనసులు కూడా కలిసి  జీవించలేని పరిస్థితి ఏర్పడింది. డబ్బు సంపాదన ధ్యేయంగా మారడంతో భార్యాభర్తల సైతం  ఒకచోట కూర్చుని ఒకరినొకరు పలకరించుకునే సమయం దొరకడం లేదు. ఉమ్మడి కుటుంబాలలో కలిసిమెలిసి ఉండలేక పెళ్లయిన మరునాడే వేరు కాపురాలు పెట్టుకుని జంటలుగా ఉంటూ ఒంటరి పోతున్నారు. కుటుంబంలో సరైన సలహాలిచ్చే పెద్దవారు లేకపోవడం, ఆపదలో ఆదుకునే ఆత్మీయులు లేకపోవడం, కనీసం  భావాలను, బాధలను పంచుకునే సాటి మనుషులు కరువైపోవడంతో కుటుంబాలు కూలిపోతున్నాయి. కుటుంబ విలువలు దిగజారిపోయాయి. బాంధవ్యాలు భారం అవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆధారంగా చేసుకుని ఈనాడు దినపత్రిక ఆదివారం సంచికలో ప్రచురితమైన కొన్ని కథలను పరిశీలిద్దాం.

**3. డేగల అనితా సూరి కథలు**

1. పెద్ద దిక్కు

2. పెద్దల్లుడు

3. కొండ అద్ధమందు

**<u>3.1. పెద్ద దిక్కు</u> (2019 జనవరి 13 ఈనాడు ఆదివారం సంచిక)**

 ఒక చేతి వేళ్ళు అన్ని సమానంగా ఉండవు అనేది ఎంత నిజమో ఒక కుటుంబంలోని వ్యక్తుల మనస్తత్వాలు కూడా వేరువేరుగా ఉంటాయన్నది అంతే నిజం. కుటుంబంలో పిల్లల మధ్య, పెద్దల మధ్య చిన్న చిన్న కలతలు, కలహాలు, అపార్థాలు సర్వసాధారణమే. చిన్నవే కదా అని వాటిని వదిలేస్తే చిలికి చిలికి గాలి వాన అయినట్లు  చివరికి కుటుంబ సభ్యుల మధ్య బంధాలు విడిపోయే వరకు వెళ్లొచ్చు. ఇప్పుడున్న కుటుంబ పరిస్థితులను గమనించి చూస్తే ప్రతి చిన్న విషయాన్ని భూతద్దంలో పెట్టి చూస్తూ ఎవరికి వారు ఒకరికొకరు ఏమి కాకుండా విడిపోవడం చూస్తూనే ఉన్నాం. ఇలాంటి పరిస్థితులో ప్రతి కుటుంబంలోనూ నవనీతమ్మ లాంటి " పెద్ద దిక్కు " ఉంటే జీవితం ఎంత ఆనందంగా ఉంటుందో తన పెద్ద దిక్కు కథలో డేగల అనితా సూరి తెలియజేశారు.

"పెద్ద దిక్కు" కథలో నవనీతమ్మ మనవడు మనవరాలు వరుణ్,సింధు. ఇద్దరు ఎప్పుడూ గిల్లికజ్జాలతోనే కాలం గడిపేస్తుంటారు. సింధుకి పెళ్లి అయిన కొంతకాలానికి మనవడితోఓసారి వెళ్లి సింధూని చూసి రమ్మంటుంది. కానీ వరుణ్ వెళ్ళనంటాడు. "అదేంట్రా అలా అంటావు.అది నీ కన్నా చిన్నది. పెళ్లయి సంవత్సరమైనా కాలేదు. పైగా కడుపుతో ఉంది. నిన్ను చూడాలని ఉందని నీతో చెప్పడానికి మొహమాటపడి నాతో చెప్పింది " అని ఓ చిన్న అబద్ధం చెప్పింది. వరుణ్ వెళ్ళనని చెప్పి ఉద్యోగానికి బయలుదేరి వెళ్లిపోయాడు. అదే రోజు సాయంత్రం మనవరాలు ఫోన్ చేసి వరుణ్ గాడికి ఏమైందసలు అనగానే నవనీతమ్మ ఏవేవో ఊహించుకొని ఏమోనే ఎప్పుడు పోట్లాడుకోవడం మీ పని.  నాకేం తెలుస్తది? అంటుంది.  ఆమె మాటలు విన్న సింధు"అబ్బబ్బ... మాట్లాడితే చాలు మా పోట్లాట గురించే అంటావ్. మేం బాగున్నా మంచిగుండనివ్వవా? ఎంతైనా మాది రక్తసంబంధం.  నేను దీన్ని ప్రేమ ఎక్కడికి పోతుంది? మధ్యాహ్నంనన్ను చూడ్డానికిఇంటికి

వచ్చాడు.మొదటి జీతం వచ్చిందని ఐదు వేలు ఇచ్చి చీర కొనుక్కోమన్నాడు. తెలుసా? అంటూ తన ఆనందాన్ని తెలిపింది. మరుసటి రోజు వరుణ్ ఫోన్ చేసిచెల్లిని చూసి వచ్చిన సంగతి చెప్పి, సింధు తనను చూసి ఎంత సంబరపడిందో చెప్పాడు.అన్నాచెల్లెళ్ల మధ్య ఎంత ప్రేమ ఉందో అర్థం చేసుకొని ఆనందపడిపోయింది నవనీతమ్మ.

నవనీతమ్మ కూతురు వరలక్ష్మి. సింధు పెళ్లిలో తనకు తగిన మర్యాదలు అలిగి వెళ్లిపోతుంది. పండుగ రోజులు దగ్గర పడడంతో కూతురికి ఫోన్ చేసి నువ్వు సంక్రాంతి పండుగకి వస్తావో లేదోనని చాలా బాధపడుతున్నాడని చిన్న అబద్ధం చెప్పి పండుగకి వచ్చేలా చేసి కొడుకు, కూతురు - బావ బావ మరుదుల మధ్య ఉండే మనస్పర్థలు పోయేలా చేస్తుంది. భార్య మాటలు విని అన్నతో గొడవపడి వెళ్లిన చిన్న కొడుకు వేణు పేరుతో పెద్ద కొడుకు పుట్టినరోజుకు మంచి బొకేతో పాటు కేకు కూడా వచ్చేలా మనవడికి చెప్పి, ఆన్లైన్లో తెప్పించి వారి మధ్య అపార్థాలను తొలగిస్తుంది. పండక్కి ఇంటికి వచ్చిన చిన్న కోడలు మంజరి సింధూ పెళ్లిలో తోటి కోడలిగా తన విలువ తనకు ఇవ్వలేదని బాధపడుతున్న మంజరికి కుటుంబ పరిస్థితులు అర్థమయ్యేలా చెబుతుంది. " చిన్న చిన్న అలకలు ఆవేశంతో అవతలి వాళ్లను సరిగా అర్థం చేసుకోక పోవటాలు తప్ప మానవ సంబంధాల్లో పగలూ, ప్రతీకారాలు ఎందుకుంటాయి చెప్పు? నువ్వు వస్తున్నావని నిన్నటి నుంచి ఒకటే ఉబ్బి తబ్బిబ్బువుతూ హడావుడి పెట్టేస్తోంది తెలుసా మీ అక్క[3]" నవనీతమ్మ మాటలు విన్న మంజరి అప్పటికప్పుడు అక్క మీద పుట్టుకొచ్చిన కొత్త ప్రేమతో వంటింట్లోకి వెళ్ళింది. ఆరోజు రాత్రి పెద్ద కోడలు వాసంతి నవనీతమ్మతో " అత్తమ్మ మంజరి మన ఇంటి కోడలే కదా పరిస్థితిని అర్థం చేసుకుంటుందనుకున్నా గాని ఇలా అపార్థం చేసుకుంటుందనుకోలేదని బాధపడింది. అప్పుడు నవనీతమ్మ కోడలితో అర్థం చేసుకునే కదే ఇవాళ ఇంటికొచ్చింది.సర్లే, ఎలాగూ వరుణ్ కి ఉద్యోగం కూడా వచ్చింది కాబట్టి రేపు పండుగనాడు దానికో కంచి పట్టు చీర పెట్టమని చెబుతుంది. అలాగే తోడికోడళ్ల మధ్య ఉండాల్సిన అన్యోన్యతను చెప్పి కోడల్ని ఓదారుస్తుంది. అత్త మాటల్లోని ఆంతర్యాన్ని గ్రహించిన వాసంతి ఎలాగైనా పండక్కి మంజరికి ఎర్ర రంగు పట్టు చీర పెట్టాలని నిర్ణయించుకుని తన గదిలోకి వెళ్లి హాయిగా నిద్రపోతుంది. అవసరార్థం చిన్న చిన్న అబద్ధాలాడితేనేం గానీ కుటుంబ సభ్యుల మనసుల్లో ఒకరి మీద ఒకరికి ఉన్న కోపాన్ని, అపార్థాలను పోగొట్టి వాటి స్థానంలో ప్రేమానురాగాలను నింపి, తల్లిగా,కుటుంబ పెద్దదిక్కుగా తన కర్తవ్యాన్ని నెరవేర్చిన నవనీతమ్మ పాత్ర ఈ కథలో స్ఫూర్తిదాయకమైన పాత్రగా నిలిచిపోయింది.

## <u>3.2) పెద్దల్లుడు</u> (2019) నవంబర్ 10 ఈనాడు దినపత్రిక ఆదివారం సంచిక)

భారతీయ సమాజంలో సాధారణంగా పెద్దల్లుడిని పెద్ద కొడుకుగా భావిస్తారు. మగసంతానం లేని ఇళ్లలో కొడుకుగా భావించి బాధ్యతలను సైతం అప్పగిస్తారని డేగల అనితా సూరి గారు "పెద్దల్లుడు" కథలో నిరూపించారు. ఈ కథలో సుభద్ర ఆనందరావులకు గురు కూతుర్లు. అందరికీ పెళ్లిళ్లు చేశారు. ప్రతి సంవత్సరంపండుగ పబ్బాలకు కూతుర్లు, అల్లుళ్ళనిఇంటికి పిలిచిమర్యాదలు చేసి పంపేవారు. అలా ఇంటికి వచ్చిన ప్రతిసారి తన తల్లిదండ్రులు తనతో ఇంటి పనులు, తన భర్తతో బయట పనులు కొర్రలతో చేయిస్తున్నారని పెద్ద కూతురు గీర్వాణి అపార్థం చేసుకుంటుంది.ఇక నుండి తన పుట్టింటికి వెళ్లినప్పుడు మిగిలిన వారిలా తన భర్త కూడా దర్జాగా ఉండాలని లేకపోతే చులకన అయిపోతామనిభావిస్తుంది.ఇదే విషయాన్నితన భర్త వేణుతో చెబుతుంది."అలా అంటావా,సరే ఈసారి నువ్వే చూస్తావుగా,నువ్వుసరేనంటే తప్పఏ పని చేయను. చూద్దాం ఎన్ని

[3] డేగల అనిత సూరి, పెద్ద దిక్కు, ఈనాడు ఆదివారం (13 జనువరి 2013) p. 21

కిలోల గౌరవ మర్యాదలు ఎక్కువ వస్తాయో"[4] అంటాడు భార్యతో. నేనంటేకూతుర్ని కాబట్టి సర్దుకుపోతాను. కానీ మీకేం పట్టింది. మీరేమన్నా, పనివాడా? అని వాపోతుంది. కావాలని ఆలస్యంగా పుట్టింటికి వస్తుంది. భర్తకు ఆఫీసు పనులు ఎక్కువగా ఉండటం వల్ల త్వరగా రాలేకపోయామని అందరికీ చెబుతుంది. అప్పటికే చిన్నల్లుడు సాయంతో కొన్ని సరుకులు బజారు నుంచి తెప్పించుకుంటారు. ఇంకా కొన్ని పనులు మిగిలిపోవడంతో కాస్త బజారుకు వెళదాం బయలుదేరు వేణు అన్న మామగారితో తనకు చాలా తలనొప్పిగా ఉందని చెప్పి తప్పించుకుంటాడు. తనకోసం పనులు వాయిదా వేయొద్దని కూడా చెబుతాడు. కానీ అత్తమామలుఏమి పర్వాలేదు, మీ తలనొప్పి తగ్గాక ఈరోజు కాకపోతే రేపు వెళ్లొచ్చులే అంటారు. "చూశారా చూశారా, నూరు ఆరైనా మిమ్మల్ని బజారుకు తీసుకెళ్లి బ్యాగులు మోయించాలనుకుంటున్నారు. సాఫ్ట్వేర్ అల్లుళ్లు మోస్తే అరిగిపోతారని కాబోలు, మా అమ్మ సైగ చేయటం నా కళ్ళారా చూశాను " అంటూ చిన్నగా భర్త చెవిలో చెప్పింది గీర్వాణి. తన భర్తకు తనకు తన తల్లిదండ్రులు ఏ స్థానాన్ని ఇవ్వాలనుకుంటున్నారో తెలుసుకోలేక అపార్థం చేసుకుంది.

ఎప్పుడూ పెద్దల్లుడినే బజారుకు రమ్మంటే ఏమైనా అనుకుంటాడేమోనని ఆనందరావు బాధపడతాడు. కానీ సుభద్ర మాత్రంఅతనేమీ మీలాగా అనుకోడు. మామను కూడా తండ్రి లాగా భావిస్తాడు. అందుకే మన తదనంతరం పండుగ పబ్బాలకో లేక సంవత్సరానికి ఒక్కసారైనా చిన్న వాళ్ళిద్దరినీ పుట్టింటి పేరును పిలిచి మన స్థానంలో తగిన మర్యాదలు చేసి పంపించేలా పెద్దమ్మాయి, అల్లుడు ఉండాలని నా కోరిక.

ఎందుకంటే వాళ్ళింట్లోనూ పెద్ద కొడుకు. కొడుకుల్లేని మన ఇంటికి అంతే బాధ్యత తెలిసిన పెద్దల్లుడు. కాబట్టి "మీ సంపాదనలోని ఆస్తి పంపకాలతో సంబంధం లేకుండా నా వాటాగా మొన్నామధ్య నాకు మా అన్నయ్య పంచిచ్చిన అరెకరం పొలాన్ని రాసిద్దామనుకుంటున్నా, చిన్న వాళ్ళ బుద్ధులెట్లా మారుతాయో చెప్పలేం"[5] అని చెబుతుంది సుభద్ర. తల్లిదండ్రుల మాటలను కిటికీ చాటుగా విన్న గీర్వాణి తాను తల్లిదండ్రుల ప్రవర్తనను ఎంతగా అపార్థం చేసుకుందో తెలుసుకొని బాధపడుతుంది. తన వ్యక్తిత్వానికి తానే సిగ్గుపడుతుంది. వెంటనే ఆ క్షణం నుండే తన బాధ్యతను నెరవేర్చడానికన్నట్లు వంటింట్లోకి వెళ్ళింది. పండగ అంటే కేవలం తల్లిదండ్రులు ఉన్నంతకాలం అందరూ కలిసి ఎలాంటి అరమరికలు లేకుండా ఆనందంగా గడపడమే కాదు, అత్తమామల ఆర్థిక పరిస్థితిని, మిగిలిన వాళ్ళ అభిరుచి తెలుసుకొని పెద్దల్లుడి ప్రవర్తన ఉండాలని, తల్లిదండ్రుల తర్వాత వారి స్థానంలో ఉంటూ తమకన్నా చిన్నవాళ్ళ ఆలనా పాలనా చూసుకునే బాధ్యత ఆ కుటుంబంలోని తొలి సంతానానికి ఉంటుందని ఈ కథ ద్వారాతెలియజేశారు.

## <u>3.3.కొండ అద్దమందు</u> (2020 మే 10 ఈనాడు దినపత్రిక ఆదివారం సంచిక)

రూపాయి.. రూపాయి.. నువ్వేం చేస్తావు? అంటే... తోబుట్టువుల మధ్య వైరం పెంచుతాను. తల్లీ బిడ్డల మధ్య చిచ్చుపెడతాను, చివరికి స్నేహితులను కూడా దూరం చేస్తాను అంటుంది .... అని పెద్దల నానుడి. మనుషుల మధ్య దూరం పెరిగే కొద్దీ మనసులు దగ్గరై ప్రేమలు పెరుగుతాయి అంటారు పెద్దలు. నేడు ఎందరో ఉద్యోగాల కోసం విదేశాలకు వెళుతున్నారు. కొందరు తమ ఇష్టంతో వెళితే, మరికొందరు కోరిక మేరకు వెళుతున్నారు. ఇంకొందరు తమ పై అధికారులు పంపడం వలన తప్పనిసరై వెళుతున్నారు. ఎవరు, ఎందుకు,ఎలా వెళ్లినా.. డబ్బు సంపాదనే

---

[4] దేగల అనిత సూరి, పెద్దల్లుడు, ఈనాడు ఆదివారం (10 నవంబర్ 2019) p. 12
[5] దేగల అనిత సూరి, పెద్దల్లుడు, ఈనాడు ఆదివారం (10 నవంబర్ 2019) p. 14

ధ్యేయంగా కనబడుతుంది చివరికి. ఆ డబ్బే కుటుంబ సభ్యుల మధ్య దూరాన్ని పెంచి అపార్థాలకు ఎలా గురి చేస్తుందో " కొండ అద్దమందు " కథలో డేగల అనిత సూరి గారు వివరించారు. ఈ కథలోవాణి, వరుణ్ అక్క తమ్ముళ్లు. వరుణ్ ఆఫీస్ వారు పంపగా అమెరికాకు వెళ్లాల్సి వస్తుంది. అమెరికా ప్రయాణానికి కావలసినవన్నీ సిద్ధం చేసి, ఎన్నో జాగ్రత్తలు చెప్పి కుటుంబ సభ్యులంతా వరుణ్, అతని భార్య ప్రతిమనిఅమెరికా పంపిస్తారు. వరుణ్ వెళ్ళిన ఆరు నెలలకు రాఖీ పండుగ వస్తుంది. తమ్ముడికి రాఖీ తో పాటు అతనికి ఇష్టమైనవన్నీ పార్సిల్ చేసి పంపిస్తుంది వాణి. అక్క పంపిన రాఖి చేతికి కట్టుకొని వాట్సాప్ లో ఫోటో పంపాడు వరుణ్. పది రోజుల తర్వాత వాణి బ్యాంక్ అకౌంట్లో ఐదువేలు వేసాడు. ఆ విషయంఎంతో ఆనందంగా భర్తకు చెబుతుంది. "గొప్పగా ఐదు వేలు అంటున్నావ్.... వాడికి పంపిన పార్సిల్కే దగ్గర దగ్గర నాలుగు వేలు అయింది. అంటే నీకు ఇచ్చిన గిఫ్ట్ వెయ్యి మాత్రమే"[6] అన్నాడు భర్త.ఈ విషయాన్ని వాణి తల్లికి చెప్పి బాధపడుతుంది. వాణి బర్త్ డే కి తమ్ముడు ఆపిల్ ఫోనో, ల్యాప్టాప్, ఐపాడో పంపుతాడని ఆశపడుతుంది. కానీ వరుణ్, ప్రతిమలు ఫోన్ చేసి విషెస్ మాత్రమే చెప్పారు. దీంతో అక్క తమ్ముళ్ల మధ్య దూరం పెరగడం మొదలవుతుంది. వరుణ్ భార్య ప్రతిమ తన అన్నకు ఆపిల్ ఫోన్ పంపిందని తెలియడంతో అక్క తమ్ముళ్ల మధ్య దూరం మరికాస్త పెరుగుతుంది.

నాలుగు సంవత్సరాల తర్వాత వరుణ్ ప్రతిమలు తాము కొన్న అపార్ట్మెంట్ గృహప్రవేశానికి వస్తూ అందరికీ బహుమతులు తీసుకొని వస్తారు. గృహప్రవేశం రోజు వాణి ఇద్దరికీ బట్టలు పెట్టి, వెండి గ్లాసులు గిఫ్టుగా ఇస్తుంది. ప్రతిమ కుంకుమ బొట్టు పెట్టి చీర ఇస్తుంది. వాణి పిల్లలకు ముత్యాల దండ, ఆడుకునే బొమ్మలు ఇస్తుంది. కానీ అవి తమకు నచ్చలేదని చెప్పి పిల్లలు వెళ్ళిపోతారు.వాణి కూడాతనకు అలాంటి చీరలు రెండు ఉన్నాయని,ఈ చీరను కూడా మీ బంధువులు ఎవరికైనా పెట్టమని చెప్పి వెళ్ళిపోతుంది.కూతురు,పిల్లలు అలా చిన్న గుచ్చుకుని వెళ్లిపోవడంతో తల్లి కల్పించుకొని దానికి ఏం కావాలో తెలిసి కూడా ఎందుకురా ఇలా చేశావు అంటుంది. వెంటనే ప్రతిమ " అత్తమ్మ.... మాకీ నాలుగేళ్లలో ప్రతిసారి ఏం కావాలన్నా మా అన్నయ్యే పార్సిల్ పంపుతున్నాడు. పైగా అమెరికాలో ఉన్నామన్న పేరే గాని, అక్కడ డాలర్లిచ్చిన డాలర్ల లోని ఖర్చులు కూడా ఉంటాయని తెలుసుకోకుంటే ఎలా? రెంట్ కి, వైద్యానికిచాలానే ఖర్చవుతుంది.రేపుమాకేం కావాలన్నా మా అన్నయ్యే కదా పంపాల్సింది? తుమ్మితే ఊడే ముక్కు లాంటి ఈయన ఉద్యోగంతో కొంతైనా ఆస్తులు ఉండాలని లోన్ తీసుకొని మరి ఈ అపార్ట్మెంట్ కొన్నాం కానీ, అందరూ అనుకుంటున్నట్లు డాలర్లు ఎక్కువై కాదు. పైగా వాళ్లు చిన్నపిల్లలేగా. అప్పుడే ట్యాబ్లు ల్యాప్టాప్ లు అలవాటు చేయకూడదని తేలేదు"అంటుంది. వాణి, వరుణ్ లరోజురోజుకి దూరం పెరుగుతూ పోతుంది.ఇప్పుడు ఎవరైనా మీ తమ్ముడు అమెరికాలో ఉన్నాడు కదా అంటే చాలు.... ఆ ఉన్నాడు కానీ తమ్ముడి వల్ల తనకు ఎలాంటి ప్రయోజనం లేదని చెబుతూ ఉంటుంది వాణి. అలాగే అమెరికాలో ఏ షాపులోనో ఫ్రెండ్స్ కలిసినప్పుడు ఫోన్ చేసినప్పుడు "నీకేంటమ్మా... అమెరికాలో ఉన్నారని ఎవరైనా అంటే,అవును అందరికీ దూరంగా అయినవాళ్లను వదులుకొని తప్పనిసరి రావాల్సి వచ్చిందని"[7] ప్రతిమ చాలా బాధపడుతూ చెబుతూ ఉంటుంది. రాను రాను తమ్ముడికి వాణి రాఖీ పంపడం మాని వాట్సాప్ లో రాఖీ బొమ్మ పెట్టి విషెస్ చెబుతుంటే, వరుణ్ ప్రతిమలు కూడా పుట్టినరోజు, కేకు బొమ్మ మీద గ్రీటింగ్స్ ఉన్న ఫోటోలు వాట్సాప్ లో పంపేస్తున్నారు. కానీ తల్లిదండ్రులు మాత్రం" ఏం అమెరికానో ఏమో, ఉన్న ఇద్దరు పిల్లల్ని

---

[6] డేగల అనిత సూరి, కొండ అద్దమందు, ఈనాడు ఆదివారం (10 మే 2020) p. 12

[7] డేగల అనిత సూరి, కొండ అద్దమందు, ఈనాడు ఆదివారం (10 మే 2020) p. 13

ఎడమొహం పెడమొహం చేసి తమకు మనశ్శాంతి కరువు చేసింది" అని చాలా బాధపడుతూ కుమిలిపోతున్నారు.

అక్కా తమ్ముళ్ల మధ్య అనురాగం ఆప్యాయతలు ఉండాలి కానీ ఒకరికొకరు ఏదో చేసేస్తారని ఆశలు పెంచుకోకూడదు. ఎవరు ఎక్కడ ఎంత దూరాన ఉన్నా, ఒకరి క్షేమాన్ని మరొకరు కోరుకోవాలి. ఎలాంటి పరిస్థితులు ఎదురైనా ఒకరికొకరు భరోసాగా నిలబడాలి. అంతేకానీ ఆశలు పెంచుకొని, అవి నెరవేరకపోవడంతో దూరాన్ని పెంచుకోకూడదు. "ధనమేరా అన్నిటికీ మూలం" అంటే ఏమో అనుకున్నాం కానీ నేటి సమాజంలో అన్నింటికీ డబ్బే ప్రధానమైపోయింది. కుటుంబ సభ్యుల మధ్య బంధాలను శాసించే స్థాయికి డబ్బు చేరుకుంది. డబ్బు బంధాలను నిలబెడుతుంది. అదే డబ్బు బంధాలను తెంచేస్తోంది. మనుషుల మధ్య దూరం పెరిగే కొద్దీ మనసులు దగ్గర అవడం అలా ఉంచి మనుషులు దగ్గర అవ్వాలన్నా డబ్బే వారధిగా మారింది. ఈ కథలో అక్క తమ్ముళ్ల మధ్య ఉండాల్సిన ప్రేమ స్థానంలో ఆశలు పెంచుకుని, ఆ ఆశలు నెరవేరక బంధాలను దూరం చేసుకుంటున్నారు నేటితరం. తమ పిల్లల మధ్య పెరిగిపోతున్న దూరాన్ని చూసి, ఎవరికి సర్ది చెప్పలేక ఎందరో తల్లిదండ్రులు కుమిలిపోతున్నారు.

**4.ముగింపు:-** అవసరానికి చిన్న చిన్న అబద్ధాలాడైనా కుటుంబ సభ్యులందరినీ కలిపి ఉంచడంలో "పెద్ద దిక్కు" కథ ద్వారా తెలియజేసారు. అదేవిధంగా కుటుంబంలో పెద్ద కూతురు అల్లుడు స్థానం ఏమిటో వివరిస్తూ, కుటుంబ సభ్యులందరూ కలిసి ఎంత ఆనందంగా గడపాలో "పెద్దల్లుడు "కథలో వివరించారు.అలాగే "కొండ అద్దమందు "కథలో అక్కా తమ్ముళ్లు బంధం కాకుండా బహుమతులు ఆశిస్తే ఎలాంటి పరిణామాలు ఉంటాయో వివరించారు. కలిసి ఉండడం అనేది కలగా మారిపోయిన ఈ రోజుల్లో డేగల అనిత సూరి గారి కుటుంబ నేపథ్య కథలు లాంటివి ఇంకా రావాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

**ఆధార గ్రంథాలు :-**


1. సమగ్రాంధ్ర సాహిత్యం - ఆరుద్ర

2.. కథా శిల్పం - వల్లంపాటి వెంకటసుబ్బయ్య

3. ఈనాడు ప్రతిభ వ్యాసం,కుటుంబ వ్యవస్థ - వట్టిపల్లి శంకర్ రెడ్డి

4. హిస్టరీ ఆఫ్ హ్యూమన్ మ్యారేజ్ - వెస్టర్ మార్క్

5. పెద్దదిక్కు - డేగల అనితా సూరి, ఈనాడు ఆదివారం, 13 జనవరి 2013

6. పెద్దల్లుడు - డేగల అనితా సూరి, ఈనాడు ఆదివారం, 10 నవంబరు 2019

7. కొండ అద్దమందు - డేగల అనితా సూరి, ఈనాడు ఆదివారం 10 మే 2020

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed International Journal( Fulfilled Suggests Parametres by UGC)
Volume:14, Issue:3(2), March: 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed : Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available : www.ijmer.in

# వేయిపడగలు నవల - పాత్రల వైవిధ్యం

**శ్రీమతి బి. శివమ్మ,**
**తెలుగు అధ్యాపకురాలు,**
**ప్రభుత్వ డిగ్రీ కళాశాల,**
**రాయచోటి, అన్నమయ్య జిల్లా.**

**పరిచయం**:- విశ్వనాథ సత్యనారాయణ గారు 1895 సెప్టెంబర్ 10వ తేదీన కృష్ణాజిల్లా నందమూరు లో జన్మించారు. తండ్రి శోభనాద్రి, తల్లి పార్వతి. వీరిది తెలుగు వైదిక బ్రాహ్మణ కుటుంబం. తన చిన్నతనంలో సుఖప్రదమైన గడిపాడు. కానీ ఇతని తండ్రికి ఉన్న దాన గుణం వల్ల పేదరికంతోపాటు విద్యాభ్యాసం కూడా ఎన్నో ఆటంకాల నడుమ సాగింది. ప్రాథమిక విద్యను నందమూరు, ఇందుపల్లి, పెదపాడు గ్రామాల్లో అభ్యసించారు. పై చదువులు బందరు పట్టణంలోచదివారు.ఇక్కడ చెళ్ళపిళ్ల వెంకట శాస్త్రి తెలుగు ఉపాధ్యాయునిగా ఉండడంతో భాష, సాహిత్యాల పట్ల అభిరుచి పెరిగింది. 1921లో మహాత్మా గాంధీ పిలుపుమేరకు సహాయ నిరాకరణ ఉద్యమంలో పాల్గొన్నారు. 1921 నుండి1926 వరకు బందరు లోని ఆంధ్ర జాతీయ కళాశాలలో అధ్యాపకునిగా పనిచేశారు.మధ్యలో ఆపేసిన బి. ఏ 1926 - 1927 లో పూర్తి చేసి బందరు హిందూ కళాశాలలో అధ్యాపకునిగా చేరారు. ఇతని భార్య పేరు వరలక్ష్మి. ఆమె గొప్ప వ్యక్తిత్వం గల మనిషిని, తాను మహాకవిని కావడానికి మూలం ఆమేనని గర్వంగా చెప్పుకున్నారు. ఇతని జీవితంలో 1932 - 1938 మధ్యకాలం అత్యంత క్లిష్టమైన దశగా చెప్పవచ్చును. స్థిరమైన ఉద్యోగం లేకపోవడం వలన ఆర్థికపరమైన కష్టాలు అనుభవించారు. భార్య మరణించడంతో మానసికమైన దుఃఖాన్ని అనుభవించారు. గొప్ప రచనలుగా పేరుపొందిన గ్రంధాలు ఈ కష్టకాలంలోనే రాయడం జరిగింది. 1976అక్టోబర్ 18 వ తేదీన విశ్వనాథ గారు మరణించారు.

**నేపథ్యం** :- చూసే విధానం అనేది వ్యక్తిని బట్టిమారుతూ ఉంటుంది. దీనిలో స్త్రీ పురుష భేదం ఉండదు. చూసే విధానం అనేది వ్యక్తి, వ్యక్తిత్వాన్ని, స్వభావాన్నిప్రభావితం చేస్తుంది. దీన్నే దృష్టి కోణం అంటారు. దృష్టి కోణం అనేది తాను ఎదుర్కొనే పరిస్థితులను బట్టి మారొచ్చు, మారకపోవచ్చు. వేయి పడగలు నవలలో సమాజంలో మనం రోజు చూస్తున్న విభిన్న స్వభావాలు గల పాత్రలు కనిపిస్తాయి. ఈ పాత్రల చిత్రణ వైవిధ్య భరితంగా ఉంటాయి.

**అరుంధతి**:- వేయి పడగలు నవలలో ముఖ్యపాత్ర అరుంధతి. కథలో చాలా బాగా వరకు కనిపించే పాత్ర ఇది. ఈమెకు చాలా చిన్న వయసులోనే పెళ్లి చేశారు. యుక్త వయస్సు వచ్చే వరకు తల్లిదండ్రుల వద్ద ఉండి, తర్వాత కాపురానికి వెళుతుంది. తల్లిదండ్రుల వద్ద వియ్యాలవారి ప్రస్తావన వచ్చినప్పుడల్లా విమర్శిస్తూ, హేళన చేస్తూ ఉండడంతో ఈమెకు భర్త అన్నా, అతన్ని కుటుంబమన్నా ఇష్టమనేది

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed International Journal( Fulfilled Suggests Parametres by UGC)
Volume:14, Issue:3(2), March: 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed : Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available : www.ijmer.in

కలగలేదు. ఆనాటి సామాజిక కట్టుబాట్ల వల్ల, ఇంట్లో పెద్దల మాట కాదనలేని కారణం వల్ల మాత్రమే కాపురానికి వెళ్లడానికి ఒప్పుకున్నట్లు అనిపిస్తుంది.

కానీ అత్తవారింటికి వెళ్లిన తర్వాత అక్కడి మనుషులుభర్తకు, ఆ కుటుంబానికి ఇచ్చేగౌరవం, భర్త స్వభావం, అత్తింటి వాతావరణం అన్ని చూసి ఆమెలోని అయిష్టత పోతుంది. ఇష్టాన్ని పెంచుకుంటుంది. అప్పటినుండి పూర్తిగా పుట్టింటిని వదిలేస్తుంది. ఎన్నో సంవత్సరాలు తల్లిదండ్రులను చూడాలని కూడాఅనుకోదు. గిరిక గురించి మొదట చులకన భావంతో ఉంటుంది. తర్వాత తన భర్త ఆమెకు ఇచ్చే గౌరవం చూసిన తర్వాత, ఆమె మాటలు విన్నాక ఆమెను గౌరవించడం ప్రారంభిస్తుంది. గిరిక భక్తి పారవశ్యంలో భగవంతుడు తాను వేరు కాదని భావించి చేసే నృత్య కార్యక్రమాలు చూసిన తరువాత అరుంధతికి తన భర్త మీద ప్రేమావేశం కలుగుతుంది. ఈ విషయాలన్నింటినీ గమనించి చూస్తే ఈమె ఆలోచన విధానం అంతా ఇతరుల వల్ల ఎలా ప్రభావితమైందో చూడవచ్చు. తల్లిదండ్రుల మాటలు విని భర్తని, భర్త కుటుంబాన్ని ద్వేషించడం, తర్వాత భర్త స్వభావంతో ప్రభావితమై తల్లిదండ్రులను మర్చిపోవడం, భర్త వల్ల ప్రభావితమై గిరిక పట్ల తన అభిప్రాయాన్ని మార్చుకొనడం, గిరిక భక్తి ఆవేశాన్ని చూసి తన భర్త పై ప్రేమను పెంచుకోవడం చేస్తుంది. ఈ విధంగా ఈమె ప్రతి విషయంలోనూ ఒక వ్యక్తి వలన గాని, ఒక సంఘటన వలన గాని ప్రభావితమై తన అభిప్రాయాలను మార్చుకోవడం గమనించవచ్చు.

**గిరిక** :- ఈ నవలలో అందరినీ ఆకర్షించే పాత్ర గిరిక. గొప్ప సాధకురాలు. చిన్న వయసులోనే ఆధ్యాత్మిక విషయాల పట్ల అమితా శక్తి కలిగి ఉంటుంది. ధర్మారావు ద్వారా ఎన్నో ఆధ్యాత్మిక విషయాలు తెలుసుకుంటుంది. ఆధ్యాత్మిక విషయాల చర్చల్లో ధర్మారావు తో సమానంగానూ, మరికొన్ని సందర్భాలలో ధర్మారావు ను మించిన జ్ఞానంతో చర్చించగల స్థాయికి చేరుకుంది. భక్తి మార్గంలో వచ్చిన చిన్న చిన్న అవరోధాలను ఏమాత్రం లెక్కచేయకుండా సాధన చేసి భవ బంధాల నుండి విముక్తి పొందింది. " సాధన చేయుమురా నరుడా సాధ్యము కానిది లేదురా " అనడానికి నిలువెత్తు నిదర్శనంగా కనిపించే పాత్ర. అందుకే ఈ పాత్ర సాధకులందరికీ ఆదర్శవంతమైనదిగా చెప్పవచ్చు.

**ధర్మారావు** :- రామేశ్వర శాస్త్రి కొడుకు. నవల లో అతి ముఖ్యమైన పాత్ర. ఇతివృత్తమంతా ఇతని చుట్టూ తిరుగుతూ ఉంటుంది. పేరుకు తగినట్లుగానే ధర్మబుద్ధి కలిగిన వ్యక్తి. ఇతని భార్య అరుంధతి తండ్రి మరణానంతరం అనేక అవమానాలు ఇబ్బందులకు గురి అయ్యాడు. కండ్రి కర్మకాండలకు కూడా డబ్బు లేక ఎవరిని యా యాచించలేక మనోవేదనకు లోనయ్యాడు. చదువు మధ్యలోనే ఆపేశాడు. సుబ్బన్న పేట కళాశాలలో తెలుగు ఉపన్యాసకుడిగా పనిచేసే సమయంలో పరిస్థితులతో, ఆత్మాభిమానాన్ని వదులుకోలేక చివరికి ఉద్యోగాన్ని వదులుకుంటాడు. ధర్మారావు, అరుంధతిల ప్రేమలో సున్నితత్వం కనిపించదు. అరుంధతి మరణానికి ఒకరకంగా ఇతడే కారకుడు అవుతాడు. దారిద్ర్యం నుండి బయటపడడానికి ఎలాంటి ప్రయత్నం చేయడు. కుమారుని చదువు, ఊరి సంప్రదాయం నిలపడంలో చూపిన శ్రద్ధ భార్య మీద చూపడు. భార్య చనిపోయిన తర్వాత అయిష్టంగానే మరొక పెళ్లి చేసుకుంటాడు.

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed International Journal( Fulfilled Suggests Parametres by UGC)
Volume:14, Issue:3(2), March: 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed : Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available : www.ijmer.in

Cover Page

**కాసా గోపన్న** :- ఇతడు కోటలో పనివాడు. కృతజ్ఞతకు నిలువెత్తు నిదర్శనం. ధర్మారావు కు సహాయం చేసేలా జమీందారు మనసును కలిగిస్తాడు. పొందిన సాయానికి కృతజ్ఞత చెప్పించుకోవడం కాకుండా, సాయం చేయడం అనేది తన ధర్మంగా భావిస్తాడు. ధర్మారావు పాడే " నల్లని వాడు పద్మ నయనంబులవాడు " అనే పద్యం అంటే చాలా ఇష్టం. యుక్త వయసులో కోటను విడిచి వెళ్ళిపోతాడు. ఎవరు ఊహించని విధంగా కథ చివరలో ముసలివాడిగా సుబ్బన్న పేటలో కనిపిస్తాడు. కోటలో భోజనం చేసి, తనివి తీరా పోటను చూసుకుని, ధర్మ రావు పాడే పద్యం విని మరణిస్తాడు. అతని చితి మంట మండుతున్నంతసేపు ధర్మారావు నల్లని వాడు పద్మనయనంబులవాడు అనే పద్యం పాడుతూనే ఉంటాడు. ఈ నవలలు నిండైన మానవత్వం ఉన్న పాత్రగా గోపన్న పాత్ర చిత్రించబడింది.

**రంగారావు** :- కృష్ణమ నాయుడు కుమారుడు. సుబ్బన్న పేట జమీందారు. ధర్మారావుతో అనవసరంగా విరోధం పెంచుకొని అతనికి సహాయం చేయకూడదనుకుంటాడు. దుష్టులతో స్నేహం చేసి స్త్రీ వ్యామోహం పెంచుకుంటాడు. భార్య మరణానంతరం సుసాన్ అనే ఆంగ్ల స్త్రీని పెళ్లి చేసుకుని కోటకు రాణిగా చేస్తాడు. డబ్బును మంచినీళ్లలా ఖర్చు చేస్తాడు. రంగారావు ఆరోగ్యం సరిగా లేనప్పుడు సుసాన్ డబ్బు, బంగారం తీసుకుని ఇంగ్లాండ్ వెళ్లిపోతుంది. ఆ సమయంలో ఇతని కుమారుడైన హరప్పా నాయుడు రంగారావును కాపాడుకుంటాడు.

**హరప్ప నాయుడు** :- రంగారావు కుమారుడు. గురుభక్తి, పితృభక్తి కలిగిన వాడు. సంస్కృతి సాంప్రదాయాల పట్ల నమ్మకం కలిగిన వాడు. ధర్మారావు, హరప్పా నాయుడుల బంధం గురు శిష్యుల సంబంధం కంటే ఇంకా గొప్పదైన ఆధ్యాత్మిక బంధంతో ముడిపడి ఉంటుంది. కారణజన్ముడిగా అనిపించే పాత్ర. ఈ పాత్రను సృష్టించడంలో రచయిత యొక్క సృజనాత్మకత కనిపిస్తుంది.

**మంగమ్మ**:- అమాయకురాలు. జోస్యులు అనే ఉపాధ్యాయుని భార్య. తన ప్రమేయం లేకుండానే ఈమె జీవితం అనేక మలుపులు తిరుగుతుంది. రామేశ్వరం చూపిన డప్పుకు ఆశపడి అతనికి లొంగిపోయింది. విషయం తెలుసుకున్న ఆమె భర్త ఆత్మహత్య చేసుకుని మరణిస్తాడు. భర్త మరణించిన తర్వాత రామేశ్వరం నుండి తీసుకున్న డబ్బు అంతా తీసుకుని ఎటో వెళ్లిపోయింది. కొంత కాలానికితిరిగి వచ్చి రామేశ్వరం సినిమా హాలు సొంతం చేసుకొని ధనవంతురాలు అవుతుంది. తన తప్పులు తెలుసుకుంటుంది. ధర్మారావు లాంటి వారి నుండి మంచిని గ్రహించిమంచి మనిషిగా మారుతుంది. తన ఆస్తినంతా కుమారస్వామికి రాసిస్తుంది. చివరకు చంగల్ రావు కత్తిపోట్లకు మరణిస్తుంది.

**శశి**:- విదేశీ పాత్ర. అటు తల్లిదండ్రులకు, ఇటు భర్తకు కూడా విశ్వాసంగా ఉండని పాత్ర. తల్లిదండ్రులకు కుటుంబానికి తనే ఆధారం అని తెలిసి కూడా దూర దేశాలకు వెళ్లి పెళ్లి చేసుకుని వస్తుంది. సమస్యలేమీ లేకపోయినా భర్త కోలుకో లేని స్థితిలో ఉన్నప్పుడు భర్తను వదిలి వెళ్ళిపోతుంది. పరువుకు కాకుండా డబ్బుకు మాత్రమే విలువ ఇస్తుంది. చివరకు కోటలోని మరొకరిని నమ్మి మర్యాదతో పాటు డబ్బును కూడా పోగొట్టుకుంటుంది.

**రామేశ్వర శాస్త్రి**:- ఉదాత్తమైన పాత్ర. కృష్ణమ నాయుడు జమీందారుగా ఉన్నప్పుడు ఆయన వద్దదివాన్ గా ఉన్నాడు.గొప్ప దానగుణం కలిగిన వ్యక్తి. ఇతడికి నలుగురు భార్యలు. 18 సంవత్సరాల వయసులో సావిత్రిని పెళ్లి చేసుకున్నాడు. వారిద్దరి సంతానమే ధర్మారావు. వివిధ కులాల కన్యలను వివాహం

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed International Journal( Fulfilled Suggests Parametres by UGC)
Volume:14, Issue:3(2), March: 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed : Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available : www.ijmer.in

చేసుకోవాలనిఅతని కోరిక. 21 సంవత్సరాల వయసులో రంగాజమ్మ అనే క్షత్రియ కన్యను లేపుకొని పోయి పెళ్లి చేసుకున్నాడు. ఆమెకు కలిగిన కుమారుడే రామచంద్ర రాజు. 25 సంవత్సరాల వయసులో తీర్థయాత్రకు వెళ్లి మహారాష్ట్ర కు చెందిన వైశ్య కన్య హైమావతిని వివాహం చేసుకున్నాడు. వీరికి ముగ్గురు సంతానం. పెదకాపు కూతురు మంగమ్మ. ఆమెను కొంతమంది దుర్మార్గులు వేధిస్తున్నప్పుడు తనను పెళ్లి చేసుకుని కాపాడమని అడుగుతుంది. ఆమె కోరికపై ఆమెను వివాహం చేసుకుంటాడు. ఈమె కుమారుడే పసిరిక. ఇతడు పాముని పోలి ఉండి జంతువులతో, పాములతో, పక్షులతో పొలాలలో తిరుగుతుంటాడు. ఈ నలుగురు భార్యలే కాక రత్నగిరి అనే భోగం స్త్రీతో సంబంధం పెట్టుకుని ఉంటాడు. రత్నగిరి కూతురే దేవదాసి గిరిక. రామేశ్వర శాస్త్రి భార్యలందరినీ ఏ లోటు లేకుండా చూసుకోవడమే కాకుండా అడిగినవారికి ఏదనకుండా దానాలు చేస్తాడు. ఆస్తి అంతా అయిపోయిన అప్పులు చేసి మరీ దానాలు చేస్తుంటాడు. చివరికి అయినవారి చేత అవమానింపబడి మరణిస్తాడు.

**కుమారస్వామి** :- ధర్మారావు శిష్యుడు. ధర్మారావు గుణగణాలను అందిపుచ్చుకున్నవాడు. మంచి వ్యక్తిత్వం కలవాడు. శ్యామలను ప్రేమించి పెళ్లి చేసుకుంటాడు. ఇతని కున్న సూటిగా మాట్లాడే తత్వం వల్ల ఉద్యోగాన్ని కోల్పోతాడు. మంగమ్మ మరణానంతరం ఆమె ఆస్తికి వారసుడు అవుతాడు. హరప్పా మరణానంతరం రంగారావు ఒక అబ్బాయిని దత్తత తీసుకొని అతనికి హరప్పా అని పేరు పెట్టి కుమారస్వామిని ఉపాధ్యాయుడిగా నియమిస్తాడు. ఈ నవలలో కుమారస్వామి పాత్ర అందరికీ ఆదర్శవంతమైన వ్యక్తిత్వం గల పాత్రగా సృష్టించబడింది.

**రాధాపతి** :- సంపాదకుడు. స్త్రీ లోలుడు. బిజిలి అనే మహారాష్ట్ర గాయని కోసం 80 ఎకరాల పొలం అమ్మి తన చుట్టూ తిరుగుతాడు. బిజిలీ తండ్రి చాలా తెలివైనవాడు కావడంతో రాధాపతి ఆస్తి విషయాలన్నీ అబద్ధాలని తెలుసుకోవడంతో రాధాపతి అక్కడి నుండి పారిపోయి హైదరాబాదు చేరుకుంటాడు. అక్కడ పద్మావతిని కలుసుకుంటాడు. ఆమెను గర్భవతిని చేసి పెళ్లి చేసుకోవాలనుకుంటాడు. కానీ ఆమె పెళ్లికి నిరాకరిస్తుంది. బిడ్డను కని అమ్మేసి తన దారి తాను చూసుకుని వెళ్ళిపోతుంది.

**సుసాన్:-** ఇంగ్లీష్ వనిత. ఈమె తల్లిదండ్రులు పేద రైతులు. కొడుకుల చదువుల కోసం ఆస్తినంతా ఖర్చు చేస్తారు. ఆ కొడుకులు తల్లిదండ్రులను పట్టించుకోకుండా వదిలేస్తారు. పూట గడవని స్థితికి చేరుకుంటారు. కుటుంబం కోసమే రంగారావు ను పెళ్లి చేసుకుంటుంది. ఈ పాత్ర ద్వారా రచయిత ఇంగ్లాండులోని పేదరికాన్ని తెలియజేశాడు. అంతేకాకుండా తల్లిదండ్రుల పట్ల ఆడపిల్లలకు గలబాధ్యతను, మమకారాన్ని సుసాన్ పాత్ర ద్వారా నిరూపించాడు.

**పాము**:- సుబ్రహ్మణ్యస్వామి అవతారం. ధర్మానికి ప్రతిరూపమైన పాము వేయి పడగలు కలిగి ఉంటుంది. నవల ప్రారంభంలో కాపుకు పాము కలలో కనిపిస్తుంది. అప్పుడు పాముకు నాలుగు తలలు ఉంటాయి. రంగారావుకు పాము కలలో మాత్రమే కనిపిస్తూ ఉంటుంది. ధర్మారావుకు మాత్రం నిజంగా పాము కనిపిస్తుంది. ధర్మం నశించినప్పుడు పాము ఒక్కోతలను కోల్పోతూ ఉంటుంది. కథ చివరలో పాము రెండు తలలు మాత్రమే కలిగి ఉంటుంది. ఆ రెండు తలలు ఒకటి ధర్మారావు, రెండు అరుంధతిల ప్రతిరూపాలు.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed International Journal( Fulfilled Suggests Parametres by UGC)
Volume:14, Issue:3(2), March: 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed : Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available : www.ijmer.in

**ముగింపు**:- ఈ నవలలోని అనేక పాత్రలు భయానకం అత్యుత్సాహం కలిగిన పాత్రలుగా చిత్రించబడినవి. దీనిలో ఎన్నో పిట్ట కథలు, ఉప కథలు ఉన్నాయి. రాజశేఖర్ రెడ్డి అనే వైద్యుని కథ రాజైనా సరే విద్యను గౌరవించి తీరాల్సిందే అనే సందేశాన్ని అందించింది. రంగాజమ్మ, రుక్మిణమ్మ, సావిత్రమ్మ, సరోజినీ దేవి రత్నగిరి చిన్న అరుంధతి, శశిరేఖ వంటి ఎన్నో పాత్రలు ఈ నవలలో కనిపిస్తాయి. తమ కర్తవ్యం ఏమిటన్నది తెలుసుకొని సమయస్ఫూర్తితో ప్రవర్తించే పాత్రలు కొన్నైతే, అత్యుత్సాహంతో వయసుకు మించిన ప్రవర్తన ప్రదర్శించే పాత్రలు కొన్ని. మన చుట్టూ ఉన్న సమాజంలో నేటికీ ఇలాంటి పాత్రలు ఎన్నో మనం చూస్తూనే ఉన్నాము. ఇలా ఆధ్యంతము ఆసక్తికరంగా సాగే వేయి పడగలు నవలలో రచయిత వాడిన భాష, భావం పదునైనవే కాకుండా మానవునిలో ఆలోచన రేకెత్తించేవే...

**ఆధార గ్రంథాలు :-**

1. వేయి పడగలు - విశ్వనాథ సత్యనారాయణ

2. వేయి పడగలు- సమకాలీనత - సార్వకాలీనత - కెవిఎన్. రాఘవన్

3. వేయి పడగలు, నారాయణరావు నవలల్లో వర్ణనలు - తులనాత్మక పరిశీలన - అడవి బాపిరాజు

4 వేయి పడగలు లో స్త్రీ- బి రుక్మిణి

5. వేయి పడగలలో ధర్మ దృష్టి - ఎన్ విద్యుల్లత

6. వేయి పడగలలో ప్రతీకాత్మకత - ఎం గంగిరెడ్డి

7. వేయిపడగలు, నారాయణరావు నవలల్లో నాయక పాత్రలు - తులనాత్మక పరిశీలన - వి సుజాత